ఆదివారం 25 ఆగస్టు 2024
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/


WANTED REPORTERS
విలేకరులు కావలెను
RNI NO T/TG/2024/1093
Cell : 7013794396
అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.
OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com




సౌదీ ఎడారిలో దారి తప్పి.. కరీంనగర్ యువకుడు దుర్మరణం 2లో


భర్తపై కేసు పెట్టిన భార్య.. కారణం తెలిసి జస్టిస్ షాక్ 3లో


విజయవంతంగా ముగిసిన పోలెండ్, ఉక్రెయిన్ పర్యటనలు.. ఢిల్లీకి చేరుకున్న ప్రధాని మోదీ 3లో


'నూరి'తో పోజులిచ్చిన సోనియా గాంధీ.. తల్లి ఫోటో షేర్ చేసిన రాహుల్.. 3లో

# హైడ్రా యాక్షన్ అంతా అటెన్షన్



## నాగార్జున ఎన్-కన్వెన్షన్ నేలమట్టం.. అంతా అయిపోయినంక కూల్చివేతలు ఆపాలని హైకోర్టు ఆదేశం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 24**

హైదరాబాద్ మదాపూర్‌లోని తుమ్మడి చెరువును ఆక్రమించి సినీ నటుడు అక్కినేని నాగార్జున నిర్మించిన ఎన్-కన్వెన్షన్‌ను శనివారం ఉదయం హైడ్రా అధికారులు భారీ బందోబస్తు నడుమ నేలమట్టం చేశారు. ఈ క్రమంలోనే వెంటనే కూల్చివేతలు ఆపాలంటూ నాగార్జున హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టి కూల్చివేతలు ఆపాలని ఆదేలిచ్చారు. అయితే, కూల్చివేతపై తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. చట్ట ప్రకారమే తుమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలోని పలు ఆక్రమణలు కూల్చివేశామని తెలిపారు. ఈ కూల్చివేతల్లో హైడ్రా, జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారని పేర్కొన్నారు. తుమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాల్లో ఎన్-కన్వెన్షన్ కూడా ఒకటి అని.. నిర్మాణాలు కూల్చివేయొద్దంటూ హైకోర్టు స్టే ఇచ్చిందని అనడం పూర్తిగా అవాస్తవమని అన్నారు. చెరువులోని ఎఫ్‌టీఎల్‌లో ఎకరం 12 గుంటల మేర స్థలంలో కన్వెన్షన్ నిర్మాణం జరిగిందని అన్నారు. ఇక బఫర్ జోన్‌లోని 2 ఎకరాల 18 గుంటల్లో కన్వెన్షన్ నిర్మాణం విస్తరించి ఉందని స్పష్టం చేశారు. ఆ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ నుంచి కూడా ఎలాంటి అనుమతులు లేనట్లుగా గుర్తించామని అన్నారు. బీఆర్‌ఎస్ కింద అనుమతుల కోసం ఎన్-కన్వెన్షన్ యాజమాన్యం ప్రయత్నించినా సంబంధిత అధికారులు అందుకు అనుమతించలేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

**హైకోర్టును ఆశ్రయించిన ఎన్ కన్వెన్షన్..**

**కూల్చివేతలు ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు.**

సినీ హీరో అక్కినేని నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై యాజమాన్యం రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించింది. కూల్చివేతలు ఆపేయాలంటూ ఎన్ కన్వెన్షన్ మేనేజర్ ప్రదీప్ రెడ్డి హైకోర్టులో హౌజ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు, నీటి పారుదల ముఖ్య కార్యదర్శి, జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైడ్రా సహా ఏడుగురిని ప్రతివాదులుగా చేర్చారు. దీనిపై జస్టిస్ టీ వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పి.శ్రీరామ్ వాదనలు వినిపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎన్ కన్వెన్షన్?ను కూల్చేశారని, ఒక్కోసారి 200మంది పోలీసులు, సిబ్బందితో వచ్చి కూల్చారని ఆయన కోర్టుకు తెలిపారు. ఎన్ కన్వెన్షన్ నిర్మాణంపై ఇప్పటికే కోర్టులో కేసు నడుస్తోందని, హైడ్రా అధికారులు దీనిని పట్టించుకోకుండా కూల్చేశారని ఆయన వాదించారు. నిబంధనలకు విరుద్ధంగా హైడ్రా వ్యవహరించిందని న్యాయవాది శ్రీరామ్ కోర్టుకు తెలిపారు. తుమ్మిడికుంట ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణం ఉన్నదుకే కూల్చివేస్తున్నట్లు ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం ఎన్ కన్వెషన్ కూల్చివేతలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సర్కార్ ఉత్తర్వులపై ధర్మాసనం స్టే విధింపు : హైకోర్టుకు దాఖలు చేసిన పిటిషన్‌లో ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం పలు విషయాలను వెల్లడించింది. సినీ నటుడు అక్కినేని నాగార్జున




కొన్ని సంవత్సరాల కిందట, అప్పటి ప్రభుత్వ సర్వే ప్రకారం స్వార్జితంతో కొనుగోలు చేసిన భూమిలో ఎన్ కన్వెన్షన్ నిర్మించారని పేర్కొన్నారు. 2010-12 సంవత్సరాల్లో నిర్మాణం పూర్తయిందని, అయితే ఆ భూమి చెరువు సరిహద్దు పరిధిలోకి వచ్చిందని ఆనాటి ప్రభుత్వం నోటీసులు జారీ చేసినట్లు వివరించారు.

## హైడ్రా యాక్షన్ పై సర్వత్రా చర్చ

%ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 24: ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో అంతా అటెన్షన్ అయ్యారు. హైడ్రా నెక్స్ట్ టార్గెట్ ఏమిటనే చర్చ మొదలైంది. ఇదే తరుణంలో అనురాగ్ యూనివర్సిటీ పై పోలీసు కేసు నమోదు కావడంతో అందరి దృష్టి పల్లా రాజేశ్వర్ రెడ్డి వైపు మళ్లింది. మేడ్చల్ జిల్లాలోని వెంకటాపురంలో చెరువు బఫర్ జోన్‌లో అనురాగ్ యూనివర్సిటీ నిర్మించారని ఇరిగేషన్ అధికారి పరమేశ్ ఫిర్యాదు మేరకు ఆ సంస్థ ఛైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. దీంతో తర్వాత అనురాగ్ యూనివర్సిటీ అక్రమ నిర్మాణాలను కూల్చివేయబోతున్నారనే చర్చ మొదలైంది. ఇదే తరుణంలో జన్వాడ ఫాంహౌస్ వివాదం కూడా తెరపైకి వచ్చింది. చెరువు ఎఫ్టీఎల్ లో నిర్మించిన ఈ ఫాంహౌస్ ను కూల్చివేయబోతున్నారనే ప్రచారం ఊపందుకుంది. దీనిని కూల్చివేయొద్దని పేర్కొంటూ బీఆర్ఎస్ నాయకుడు ప్రదీప్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు పిటిషన్ ను కొట్టేసింది. దీంతో జన్వాడ ఫాంహౌస్ కూల్చివేతకు మార్గం సుగమం అయ్యింది. ఈ రెండింటిలో దేనిపై హైడ్రా యాక్షన్ ఉండబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఎవరినీ వదలబోమని హైదరాబాద్ లోని నీటివనరులను పరిరక్షించడమే హైడ్రా ధ్యేయమని చెప్పారు. కూల్చివేతలను ఆపే ప్రసక్తే లేదంటూ క్లారిటీ ఇచ్చారు.

# ఇప్పటికే క్షమాపణ చెప్పా..

### కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది: కేటీఆర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 24: ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంపై కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి మహిళా కమిషన్ కేటీఆర్ కు నోటీసులు కూడా జారీ చేసింది. ఈ క్రమంలో వివరణ ఇచ్చేందుకు మహిళా కమిషన్ ముందు హాజరయ్యారు కేటీఆర్. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు కేటీఆర్. తన వ్యాఖ్యలపై ఇప్పటికే క్షమాపణ చెప్పానని, ఇదే విషయం మహిళా కమిషన్ వద్ద కూడా చెప్పానని అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కేటీఆర్ మహిళా కమిషన్ దగ్గరకు చేరుకున్న సమయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కేటీఆర్ వాహనాన్ని అడ్డుకునేందుకు మహిళా కాంగ్రెస్ నేతలు యత్నించారు. కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ.. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కాంగ్రెస్ నేతలు. ఇదే సమయంలోనే అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ మహిళా నేతలు పోటీగా నినాదాలు చేయటంతో ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది.

### బీఏఎస్ పథకానికి నిధులు

## విడుదల చేయాలి: హరీశ్ రావు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 24: రాష్ట్రంలోని 25,000 మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ (బిఎఎస్) కోసం నిధులు విడుదల చేయాలని సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి హరీష్ రావు శనివారం కోరారు. తెలంగాణ ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు రాసిన లేఖలో హరీశ్‌రావు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023-24 విద్యా సంవత్సరంలో ?130 కోట్లు కేటాయించారని, మొదటి విడతగా ? 50 కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా నిలిచిపోయిన రూ.80 కోట్లు విడుదల చేయాలని హరీశ్‌రావు కోరారు. "బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ కోసం నిధుల విడుదలలో జాప్యాన్ని అత్యవసరంగా మీ దృష్టికి తీసుకురావాలని నేను వ్రాస్తున్నాను. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 25,000 మంది పేద విద్యార్థుల చదువుకు ఈ కార్యక్రమం తోడ్పడుతుంది. వీరిలో ఎస్సీ వర్గాలకు చెందిన వారు 18,000 మంది, ఎస్టీ వర్గాలకు చెందిన వారు 7,000 మంది ఉన్నారు. ఈ విద్యార్థులలో చాలా మంది రోజువారీ కూలీపై ఆధారపడిన లేదా చారిత్రక ప్రతికూలతలను ఎదుర్కొన్న కుటుంబాల నుండి వచ్చారు, "అని ఆయన చెప్పారు.

# 'హైడ్రా'తో హైడ్రామా నడుపుతుండ్రు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 24: రాష్ట్రంలో హైడ్రాతో ప్రభుత్వం హైడ్రామా నడుపుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలకు దిగుతోందని ఎదురుదాడి చేశారు. ఇన్నాళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అక్రమ నిర్మాణాల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించాయని అన్నారు. పాలకులు, అధికారులు కుమ్మక్కై అనుమతులు ఇచ్చారా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయినా అక్రమ నిర్మాణాలకు వాటర్, కరెంట్ కనెక్షన్ ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. హైడ్రాతో అక్రమ నిర్మాణాలను ఎలాగైతే నేలమట్టం చేస్తున్నారో.. మౌలిక అవసరాలకు అనుమతులిచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి ప్రభుత్వం కూల్చివేతలపై లోతుగా చర్చించి, సమగ్రంగా అధ్యయనం చేసి ఓ నిర్ణయం తీసుకోవాలన్నారు. ఏ చర్యలైనా, చట్టమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# రూమీ1 హైబ్రిడ్ రాకెట్..

### విజయవంతంగా పరీక్షించిన ఇండియా..



ఇయ్యాల్టి న్యూస్, తమిళనాడు, ఆగస్టు 24: మొట్టమొదటిసారి రూమీ రీయూజబుల్ హైబ్రిడ్ రాకెట్‌ను .. ఇండియా తొలిసారి పరీక్షించింది. తమిళనాడుకు చెందిన స్టార్టప్ కంపెనీ స్పేస్ జోన్ ఇండియా, మార్టిన్ గ్రూప్ .. ఈ రాకెట్‌ను డెవలప్ చేసింది. మొబైల్ లాంచర్ ద్వారా .. చెన్నైలోని తిరువిదంధై నుంచి ఈ రాకెట్‌ను శనివారం ప్రయోగించారు. రూమీ1 రాకెట్ ద్వారా.. మూడు క్యూబ్ శాటిలైట్లు, 50 పికో శాటిలైట్లను.. ఉపకక్ష్యలోకి పంపారు. పేలోడ్‌ను రిలీజ్ చేసిన తర్వాత.. హైబ్రిడ్ రాకెట్ మళ్లీ సముద్రంలో పడిపోతుంది. ఆ తర్వాత దాన్ని రికవర్ చేస్తారు. లిక్విడ్ ఆక్సిడైజర్, ఘన ఇంధనాన్ని .. ఈ హైబ్రిడ్ ఇంజిన్ కోసం వాడుతున్నారు. క్యూబ్, పికో శాటిలైట్లను.. 35 కిలోమీటర్ల ఎత్తైన కక్ష్యలో ఈ రాకెట్ వదిలేస్తుంది. రాకెట్‌కు వాడిన ఎయిర్‌ఫ్రేమ్‌ను కార్బన్ ఫైబర్, గ్లాస్ ఫైబర్‌తో చేశారు. పారాచూట్ డెవలప్మెంట్ టెక్నిక్‌ను కూడా వాడారు. ఖర్చును తగ్గించాలన్న ఉద్దేశంతో రీయూజబుల్ రాకెట్‌ను తయారు చేసినట్లు స్టార్టప్ కంపెనీ తెలిపింది. హైబ్రిడ్ ప్రొపల్షన్ సిస్టమ్ ద్వారా.. నైట్రస్ ఆక్సైడ్, వాక్స్ ఫ్యుయల్‌ను వాడినట్లు ఆ కంపెనీ చెప్పింది.

# వాయనాడ్ లో మంత్రి సీతక్క పర్యటన

### మరోసారి గొప్ప మనసు చాటుకున్న మంత్రి



ఇయ్యాల్టి న్యూస్, కేరళ, ఆగస్టు 24: ఆపదలో ఉన్నామంటే నేనున్నాంటూ ఆదుకునే మంత్రి సీతక్క మరోసారి తన మంచి మనస్సును చాటుకున్నారు. ఇటీవల ప్రకతి భీభత్సానికి అతలాకుతులమైన కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితులకు ఆమె ఆర్థిక సహాయం చేశారు. వయనాడ్ జిల్లాలో శనివారం మంత్రి సీతక్క పర్యటించారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్?తో కలిసి ఆమె ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రకృతి ప్రకోపానికి గురైన వయనాడ్ బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం ఆమె సేకరించిన రూ.20 లక్షల చెక్?ను స్థానిక ఎమ్మెల్యే టి సిద్దికికి అందించారు. చెక్?తో పాటు దుస్తులు, నిత్యావసర వస్తువులను బాధితులకు అందజేశారు.కొండచరియల కింద పడి గుర్తు పట్టలేనంతగా మారిపోయిన వందల మృతదేహాలను సాముహిక ఖననం చేసిన ముండక్కై స్మశాన వాటికలో మృతులకు సీతక్క శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొందరు మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కాగా, ఇటీవల వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకృతి విలయతాండవం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తగా.. కొండ చరియలు విరిగిపడి కొన్ని గ్రామాలకు గ్రామాలే నేలమట్టం అయ్యాయి. ఈ విషాద ఘటనలో దాదాపు 400 మందికి పైగా మృతి చెందగా.. వెయి మందికి పైగా గాయాలపాలయ్యారు. ప్రకృతి భీభత్సం వల్ల కొన్ని వందల కుటుంబాల గూళ్లు చెదిరిపోయాయి.

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు భారీ గుడ్ న్యూస్..

# కొత్త పెన్షన్ పథకానికి కేబినెట్ ఆమోదం




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 24: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోడీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు శనివారం జరిగిన కేంద్ర కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉద్యోగలకు సామాజిక భద్రతను కల్పించడమే లక్ష్యంగా వారి స్థితిగతులను దృష్టి పెట్టుకుని యునైటెడ్ పింఛన్ పేరుతో కొత్త పెన్షన్ పథకానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. పథకం అమలుకు గాను రూ.10,579 కోట్లు వ్యయం కానుంది. పాతికేళ్ల పాటు సర్వీసులు పూర్తి చేసుకున్న సుమారు 23 లక్షల మంది ఉద్యోగులు ఈ పథకానికి అర్హులు కానున్నారు. అదే విధంగా బయో ఈ-3 విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా పారిశ్రామిక, ఐటీ విప్లవాల మాదిరిగా త్వరలో బయో విప్లవాన్ని తీసుకురానున్నారు. దీంతో బయో టెక్నాలజీ, బయో సైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. టెక్నాలజీతో ఎకానమీ, ఎన్విరాన్‌మెంట్ ఏర్పడనున్నాయి. ఇక విద్యా రంగంలోనే కీలక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. 11, 12వ తరగతి విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పిస్తూ.. విజ్ఞాన్ ధార పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్
ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
ఆదివారం 25 ఆగస్టు 2024


## సౌదీ ఎడారిలో దారి తప్పి.. కరీంనగర్ యువకుడు దుర్మరణం



ఇయ్యాల్టి న్యూస్, కరీంనగర్ , ఆగస్టు 24: సౌదీ అరేబియా ఎడారిలో తప్పిపోయిన తెలంగాణ యువకుడు మహ్మద్ షాజాద్ ఖాన్ దయనీయస్థితిలో చనిపోయాడు. కరీంనగర్‌కు చెందిన షహబాజ్ ఖాన్ (27) మహ్మద్ షాజాద్ ఖాన్ సౌదీలో ఓ టెలికమ్యూనికేషన్ కంపెనీలో పని చేస్తున్న అతడు ఐదు రోజుల కిందట తన తోటి ఉద్యోగితో కలిసి ఓ చోటుకు వెళ్లారు. జీపీఎస్ పనిచేయకపోవడంతో దారి తప్పి ప్రమాదకరమైన రబ్ అల్ ఖలీ అనే ఎడారిలోకి వెళ్లిపోయారు. ఫోన్ స్విచ్ఛాఫ్ కావడం, పెట్రోల్ అయిపోవడంతో అందులోనే చిక్కుకుపోయారు. డీహైడ్రేషన్, విపరీతమైన ఎండతో పూర్తిగా బలహీనపడి ఇద్దరూ ప్రాణాలు వదిలారు. ఉపాధి కోసం షాజాద్ ఖాన్ మూడేళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లినట్లు సమాచారం. అక్కడి ఓ టెలికమ్యూనికేషన్ కంపెనీలో టవర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. షాజాద్ మృతితో అతని స్వస్థలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అతడి మరణవార్త తెలుసుకుని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు విలపిస్తున్నారు.



### ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని మంత్రి పొంగులేటికి
## గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ నేతల విజ్ఞప్తి
### త్వరలోనే అన్ని సొసైటీలకు ఇస్తామని మంత్రి హామీ

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 24గ్రేటర్ హైదరాబాద్ లో పనిచేస్తున్న మేమూ జర్నలిస్టులమేనని, మాకూ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ నాయకులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, డైరెక్టర్లు రామారావు, ఉద్రసీన్ తదితరులు శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య తమ సొసైటీ వివరాలను మంత్రికి వివరించారు. దాదాపు పదిహేను సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జవహర్ లాల్ నెహ్రు జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరిస్తూ, ఆ సొసైటీలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని, అదే సమయంలో తమ సొసైటీకి కూడా స్థలం కేటాయించి అర్హులైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీలో దాదాపు 1400 మంది జర్నలిస్టులున్నారని, వీరిలో చాలా మంది సీనియర్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం గత పదిహేనేళ్ళుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులంతా తమకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారని మంత్రితో అన్నారు. కాగా..రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి కోర్టు ఆదేశం మేరకు మొదట ఇవ్వడం జరుగుతుందని, మిగతా సొసైటీల కు త్వరలో ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



ఇయ్యాల్టి న్యూస్, చిన్న చింతకుంట, ఆగస్టు 24: మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలం రాయిని పేట గ్రామానికి చెందిన బాధితుడు కిషన్ నాయక్ కు రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కును శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి బాధితుడి కుటుంబసభ్యులకు అందజేశారు.



ఉచిత ఆర్టీసీ బస్సు పథకంపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఫిర్యాదుపై కేటీఆర్? శనివారం మహిళా కమిషన్ ముందు హాజరయ్యారు. ఈ క్రమంలో కేటీఆర్ కు మద్దతుగా బీఆర్ఎస్ మహిళా నాయకులు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 24



**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య, బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ దంపతులు**

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , ఆగస్టు 24

# ఈ నెల 28న శ్రీవారి కానుకలు వేలం
### ఏమేం ఉన్నాయంటే..!



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 24: తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వర స్వామి వారి కానుకలను వేలం వేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల్లో చాలా మంది నగదును కానుకగా ఇస్తుంటారు. కానీ కొంతమంది మాత్రం వస్తువులను కానుకలుగా సమర్పిస్తారు. కొందరు తలనీలాలు మాత్రమే ఇస్తే.. మరికొందరు తలనీలాలతో పాటు బంగారం, వెండి, కాపర్, సిల్వర్ కోటెడ్ రాగి రేకులు, విదేశీ కరెన్సీ, ఇండియన్ కరెన్సీ, కెమెరాలు, మొబైల్స్, చేతి వాచీలు సహా రకరకాల వస్తువులను స్వామివారి హుండీలో వేస్తుంటారు. అలా భక్తులు స్వామి వారికి కానుకలుగా సమర్పించిన వస్తువులను ఇప్పుడు వేలం వేయాలని టీటీడీ నిర్ణయించింది. ఈ వేలంలో కానుకలను సొంతం చేసుకునే అవకాశాన్ని భక్తులకు కల్పించింది. ఈ మేరకు ఏమేం కానుకలు ఉన్నాయి. వాటిని ఎప్పుడు వేలం వేస్తారు. వేలంలో ఏయే వస్తువులు పెట్టనున్నారో తెలుపుతూ టీటీడీ ఒక ప్రకటన విడుదల చేసింది. మరో విషయం ఏమిటంటే వేలాన్ని ఆఫ్ లైన్ విధానం ద్వారా నిర్వహించనున్నారు. ఆసక్తిగల భక్తులు టెండర్ కమ్ వేలంలో పాల్గొనాలని టీటీడీ తెలిపింది. ఆగస్టు 30న కాపర్- 2 రేకులు 3 వేల కేజీలను 15 లాట్లుగా పెట్టి వేలం వేస్తారు. అలాగే ఆగస్టు 31న సిల్వర్ కోటెడ్ రాగి రేకులు 2,400 కేజీలను 12 లాట్లుగా పెట్టి వేలం వేయనున్నారు. టెండర్ లేదా వేలంలో పాల్గొనాలనుకునే భక్తులు మరింత సమాచారం కోసం తిరుపతిలోని టీటీడీ ఆఫీసులో సంప్రదించాలి. దూరప్రాంతాల వారు 0877-2264429 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. www.tirumala.org ద్వారా కూడా టెండర్, వేలానికి సంబంధించి వివరాలు తెలుసుకోవచ్చు.

## వర్షాకాలంలో రాయలసీమలో వజ్రాల వేట..వ్యవసాయ కూలీకి దొరికిన విలువైన వజ్రం



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 24: వర్షాకాలంలో రాయలసీమలో జోరుగా వజ్రాల వేట సాగుతుంటుంది. తొలకరి వర్షాలు పడగానే సీమ జిల్లాల్లోని చాలామంది వజ్రాల కోసం కుటుంబ సమేతంగా పొలాల బాటపడుతుంటారు. తాజాగా, కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో ఓ వ్యవసాయ కూలీ నక్కను తొక్కాడు! జొన్నగిరిలో వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన ఓ కూలీకి విలువైన వజ్రం దొరికింది. ఈ వజ్రాన్ని ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. వ్యవసాయకూలీకి రూ. 12 లక్షల నగదు, ఐదు తులాల బంగారం ఇచ్చి ఆ వజ్రాన్ని సొంతం చేసుకున్నట్టు తెలుస్తోంది.కాగా, రాయలసీమ ప్రాంతంలో దొరికిన వజ్రాలకు గతంలో భారీ ధర పలికిన సందర్భాలు ఉన్నాయి. ఇక్కడ లభ్యమైన వజ్రాలను వ్యాపారులు తమ ఏజెంట్ల ద్వారా సేకరిస్తుంటారు. వాటిని ఎగుమతి చేసి భారీగా ఆదాయం ఆర్జిస్తుంటారు. ముఖ్యంగా, ఇలాంటి వజ్రాల వేటకు కర్నూలు, అనంతపురం జిల్లాలు ఎంతో ప్రసిద్ధికెక్కాయి.

## కరెంట్ షాక్ తో ఉద్యోగి మృతి...కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ



ఇయ్యాల్టి న్యూస్, చిన్న చింతకుంట, ఆగస్టు 24: మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకులకు చెందిన మునగాలశెట్టి రవి (27) కొంత కాలంగా విద్యుత్ శాఖలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నారు. గత శుక్రవారం కాటవరంలో విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఫ్యూజుకు మరమ్మతులు చేపడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.. శనివారం రవి భౌతిక దేహం వద్ద నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఏపీ సూర్యలంక ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా.. వైద్యులకు కీలక సూచన




**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, ఆగస్టు 24: సూర్యలంక కేంద్రీయ విద్యాలయంలో శనివారం అనూహ్య ఘటన చోటు చేసుకుని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యాలయంలో ల్యాబ్ నుంచి మిస్ అయిన కెమికల్ పౌడర్ నుంచి వెలువడిన విషవాయువు పీల్చడంతో దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో అప్రమత్తమైన టీచర్లు విద్యార్థులను హుటాహుటిన బాపట్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ఘటన సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. కెమికల్ పౌడర్ పీల్చి 30 మంది విద్యార్థుల అస్వస్థతకు గురైన విద్యార్థుల పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరించాలని.. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.**

## ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపడుతాం
### యువతకు పొన్నం గుడ్ న్యూస్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 24: తెలంగాణలోని నిరుద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ గుడ్ న్యూస్ చెప్పారు. శనివారం ఆర్టీసీ కళాభవన్‌లో సంస్థ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి పురస్కారాలు ప్రధానోత్సవం జరిగింది. ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రభాకర్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. టీజీఎస్ ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపడతామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. ఆర్టీసీబస్సులు కొనుగోలు చేస్తామని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు.



### వేములవాడ రాజన్న సన్నిధిలో భక్తుల
## మనోభావాలను కాపాడండి:వీహెచ్ పీ

ఇయ్యాల్టి న్యూస్, వేములవాడ, ఆగస్టు 24: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రంలో దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ లో గత శుక్రవారం స్వామి వారికి నివేదించే ప్రసాదం తయారీలో జరిగిన అలసత్వం ఘటనపై విశ్వహిందూ పరిషత్ స్పందించింది..బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేస్ది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఆలయ పవిత్రతను ప్రతిష్టకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరింది..ఈ మేరకు శనివారం ఆలయ అధికారులు బ్రహ్మంగారి శ్రీనివాస్, జి.శ్రావణ్ లకు వీహెచ్ పీ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గడప కిషోర్ రావు ,నాగుల రాములు గౌడ్, గౌరిశెట్టి శ్రీనివాస్, సొంటి నవీన్, తోట అజయ్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్‌కు వస్తుండగా పుణేలో కూలిపోయిన హెలికాప్టర్..!

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 24: మహారాష్ట్రలో పుణే జిల్లా పౌరీ ప్రాంతంలో శనివారం హెలికాప్టర్ కూలిపోయింది. ముంబయి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న సమయంలో హెలికాప్టర్ కూలింది. ఇందుకు కారణాలు తెలియరాలేదు. ప్రతికూల వాతావరణం, సాంకేతిక లోపమే ప్రమాదానికి కారణమని తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్ ముంబయి నుంచి హైదరాబాద్‌కు వస్తున్నది. ఈ హెలికాప్టర్‌లో నలుగురు వ్యక్తులు ఉన్నారు. ఇందులో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదాన్ని పూణే రూరల్ ఎస్పీ పంకజ్ దేశ్‌ముఖ్ ధ్రువీకరించారు. గాయపడిన కెప్టెన్ ఆనంద్‌ను సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. భాటియా, అమర్‌దీప్ సింగ్, ఎస్పీ రామ్‌ల పరిస్థితి నిలకడగా ఉందని పేర్కొన్నారు.






## భర్తపై కేసు పెట్టిన భార్య.. కారణం తెలిసి జస్టిస్ షాక్




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్,ఆగస్టు 24: భార్య, భర్తల మధ్య గొడవలు రావడం సర్వసాధారణమైన విషయం. ఇందుకు ఎన్నో కారణాలు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో ఈ గొడవలు తీవ్రరూపం కూడా దాల్చుతుంటాయి. ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్స్‌లో కూడా ఫిర్యాదు చేసుకుంటుంటారు. అయితే ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు చేరాలంటే ఏదో పెద్ద కారణమే ఉంటుందని అంతా భావిస్తుంటారు. కానీ ఇటీవల సిల్లీ రీజన్స్ కూడా ఆలుమగలు పోలీస్ట్ స్టేషన్ గడప తొక్కుతున్నారు.తాజాగా బెంగళూరులో చోటు చేసుకున్న ఓ సంఘటన చూస్తే వామ్మో దీనికి కూడా కేసులు పెడతారా.? అన సందేహం రాకమానదు. చూసే వారికే కాదు విచారిస్తున్న జస్టిస్‌కు సైతం ఇలాంటి భావనే కలిగింది. తన భర్తపై భార్య కేసు పెట్టడానికి గల కారణం తెలుసుకున్న జస్టిస్ ఆశ్చర్యపోయాడు. ఇంతకీ భార్య ఏమని ఫిర్యాదు చేసింది. అసలేం జరిగిందో తెలియాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే. బెంగళూరుకు చెందిన ఓ మహిళ.. తన భర్తను నను వేధిస్తున్నాడంటూ.. గృహ హింస చట్టం కింద పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇంతకీ కేసు నమోదు చేసే సమయంలో ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఏంటో తెలుసా.? భర్త ఫ్రెచ్ ఫ్రైస్ తిననీయడం లేదని. అవును కాన్పు అనంతరం పౌష్టికాహారం, పండ్లు, పాలు వంటివి కాకుండా బంగాళ దుంపలతో చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్ తినొద్దన్నందుకు తనపైనే భార్య కేసు పెట్టిందని ఆ వ్యక్తి మొరపెట్టుకున్నాడు.దీంతో ఆమె వాదన సరికాదని తనపై నమోదైన కేసును రద్దు చేయాలంటూ ఆమె భర్త కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై స్పందించిన జస్టిస్ ఎం.నాగప్రసన్న ఆశ్చర్యపోయారు. భార్య ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వాటిని తినొద్దని వారిస్తే ఎదురు కేసు పెట్టడం సరికాదని న్యాయమూర్తి పేర్కొన్నారు. అన్ని చోట్లా అతనిపై నమోదైన కేసులపై స్టే విధిస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు.

### కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన..


## వెలుగులోకి మరో సంచలన విషయం.!



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 24: కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. దీంతో బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే, తాజాగా సంజయ్ రాయ్‌కి సంబంధించిన మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడు బాధితురాలిపై దారుణానికి పాల్పడే ముందు కోల్‌కతాలోని రెండు వ్యభిచార గృహాలకు వెళ్లినట్లు కోల్‌కతా పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఘటన జరిగిన ఆగస్టు 8న రాత్రి సంజయ్ రాయ్ పూటుగా మద్యం తాగి, మరో సివిక్ వాలంటీర్ తో కలిసి కోల్‌కతాలోని రెడ్‌లైట్ ఏరియాలకు వెళ్లినట్లు తెలిపాయి. వారిద్దరు కలిసి ఓ ద్విచక్రవాహనాన్ని అద్దెకు తీసుకున్నారు. అనంతరం అర్ధరాత్రి సమయంలో మొదట సోనాగచికి వెళ్లారు. అక్కడ రాయ్ వ్యభిచార గృహం బయట నిలుచోగా, అతడి స్నేహితుడు లోపలికి వెళ్లాడు. ఆ తర్వాత రాత్రి 2 గంటల సమయంలో దక్షిణ కోల్‌కతాలోని మరో వ్యభిచార గృహానికి వెళ్లారు. ఆ సమయంలో రోడ్డుపై వెళ్తున్న ఓ మహిళను కూడా సంజయ్ రాయ్ వేధింపులకు గురిచేసినట్లు అధికారులు తెలిపారు. మద్యం మత్తులో ఉన్న అతడు మహిళను న్యూడ్ ఫొటోలు కావాలని అడిగినట్లు సమాచారం. ఉదయం 3.50 గంటల సమయంలో ఆర్‌జీకార్ ఆసుపత్రికి చేరుకున్న నిందితుడు.. మొదట ఆపరేషన్ థియేటర్ తలుపును పగలగొట్టాడు. ఆ తర్వాత 4.03 గంటల సమయంలో అత్యవసర విభాగంలోకి ప్రవేశించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం మూడో అంతస్తులో ఉన్న సెమినార్ హాల్‌లోకి వెళ్లాడు. ఆ సమయంలో సెమినార్ హాల్‌లో గాఢ నిద్రలో ఉన్న బాధితురాలిపై దారుణానికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు.

## ‘నూరి’తో పోజులిచ్చిన సోనియా గాంధీ..

### తల్లి ఫోటో షేర్ చేసిన రాహుల్



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 24: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. వివిధ వర్గాల వారిని కలుసుకోవడం, వారితో మాట్లాడడం వంటి చిత్రాలు తరచూ వైరల్ అవుతున్నాయి. అయితే, ఈసారి రాహుల్ గాంధీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తన కుక్క నూరి చిత్రాన్ని పోస్ట్ చేశారు. అందులో అతని తల్లి సోనియా గాంధీ కూడా కనిపిస్తారు. గత ఏడాది ప్రపంచ జంతు దినోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ తన తల్లి సోనియా గాంధీకి నూరి అనే కుక్కను బహుమతిగా ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు, అందులో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తన భుజంపై కుక్కను కట్టివేశారు. ఇది తన తల్లికి ఇష్టమైన కుక్క అని రాహుల్ గాంధీ ఈ చిత్రంతో రాశారు.రాహుల్ గాంధీ తన తల్లి సోనియా గాంధీతో కలిసి ఉన్న నూరి చిత్రాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన వెంటనే, ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాహుల్ గాంధీ తన పోస్ట్‌కి మా అమ్మకు ఇష్టమైనది ఎవరో తెలుసా? అని క్యాప్షన్ ఇచ్చారు.

## హెచ్‌డీ రేవణ్ణ, ప్రజ్వల్‌పై 2వేల పేజీల ఛార్జ్‌షీట్ దాఖలు



ఇయ్యాల్టి న్యూస్, బెంగుళూరు, ఆగస్టు 24: అత్యాచారం, లైంగిక వేధింపుల కేసులో మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, అతని తండ్రి హెచ్‌డీ రేవణ్ణపై.. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ప్రజ్వల్‌పై సిట్ నాలుగు కేసులను విచారిస్తున్నది. సుమారు రెండు వేల పేజీల ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు సిట్ చెప్పింది. దీని కోసం 150 మంది సాక్ష్యులను విచారించారు. ఇంట్లో పనిమనిషిపై లైంగిక దాడి జరిగినట్లు నమోదు చేసిన కేసులో ఛార్జ్‌షీట్ ను సిట్ సమర్పించింది. స్పాట్ ఇన్‌స్పెక్షన్, బయోలాజికల్, ఫిజికల్, సైంటిఫిక్, మొబైల్, డిజిటల్, ఇతర ఆధారాలను సేకరించినట్లు సిట్ తెలిపింది. ఛార్జ్‌షీట్ దాఖలు చేయడానికి ముందు నిపుణుల అభిప్రాయాలు తీసుకున్నట్లు కూడా సిట్ వెల్లడించింది. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ కుమారుడు ఎమ్మెల్యే రేవణ్ణపై ఐపీసీలోని సెక్షన్ 354, 354(ఏ) కేసులను నమోదు చేశారు. ప్రజ్వల్‌పై 376, 376(2)(కే), 354, 354(ఏ), 354(బీ) సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. ఓ పనిమనిషి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

## విజయవంతంగా ముగిసిన పోలెండ్, ఉక్రెయిన్ పర్యటనలు

### ఢిల్లీకి చేరుకున్న ప్రధాని మోదీ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 24: ప్రధాని నరేంద్ర మోదీ పోలాండ్, ఉక్రెయిన్ దేశాల పర్యటనలు ముగించుకుని స్వదేశానికి చేరుకున్నారు. శనివారం ఢిల్లీలోని పాలం విమానాశ్రయానికి ప్రధాని చేరుకున్నారు. పోలెండ్ పర్యటనలో భాగంగా.. ఇండియా, పోలాండ్ మధ్య 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు బలం చేకూరుస్తూ పోలాండ్‌లో ప్రధాని పర్యటించారు. గత 45 ఏళ్లలో పోలాండ్‌లో పర్యటించిన భారత ప్రధాని మోదీయే కావడం విశేషం. ఈ పర్యటనలో భాగంగా డోబ్రో మహారాజ్ మెమోరియల్, కొల్హాపూర్ మెమోరియల్, మోంటే కాస్సినో యుద్ధ స్మారకం సహా పలు మెమోరియల్స్‌ను మోదీ సందర్శించి నివాళులర్పించారు. భారత సంతతి ప్రజలను కలుసుకుని భారతదేశ ప్రగతి, వసుధైక కుటుంబం ఫిలాసఫీపై చర్చించారు. పోలిష్ ప్రధాని డోనాల్డ్ టస్క్‌ను కలుసుకుని, ఇండియా-పోలండ్ మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింత పటిష్ఠం చేయాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు.పోలెండ్ అధ్యక్షుడు ఆంద్రెజ్ డుడాతో సమావేశమయ్యారు. పోలెండ్ కబడ్డీ ఫెడరేషన్ సభ్యులు, ఐడియాలజిస్టులను కలుసుకుని సాంస్కృతిక సంబంధాల మెరుగుపై మాట్లాడారు. పోలాండ్‌లో భారత క్రీడలను ప్రమోట్ చేసే అంశాలపై చర్చించారు. ఉక్రెయిన్ పర్యటనలో భాగంగా 1992లో దౌత్య సంబంధాలు మొదలైనప్పటి నుంచి ఆ దేశంలో పర్యటించిన తొలి ప్రధానిగా మోదీ నిలిచారు. ఆగస్టు 23న కీవ్‌లో అడుగుపెట్టిన మోదీ.. అక్కడి ‘ఒయాసిస్ ఆఫ్ పీస్’ పార్క్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు.రష్యాతో యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులకు జెలెన్‌స్కీతో కలిసి నివాళులు అర్పించారు. బాధితులకు నివాళిగా ఒక ఆటబొమ్మను ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ద్వైపాక్షిక సమావేశంలో మోదీ, జెలెన్‌స్కీ పాల్గొన్నారు. పలు ఒప్పందాలపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. వ్యవసాయ, మెడికల్ ప్రోడక్ట్ రెగ్యులేషన్, హ్యూమనిటేరియన్ అసిస్టెన్స్, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో సహకరించుకోవాలని నిర్ణయించారు. ఉక్రెయిన్ వైద్య అవసరాలకు మద్దతుగా క్యూబ్స్ (మెడికల్ కిట్స్) ను జెలెన్‌స్కీకి అందజేశారు. కీవ్‌లో స్కూల్ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లో హిందీ నేర్చుకుంటున్న ఉక్రెయిన్ విద్యార్థులను కలుసుకుని వారితో సంభాషించారు. ఉక్రెయిన్ ప్రజలకు భారతీయ సంస్కృతిని చేరువ చేసే ప్రయత్నాలను అభినందించారు. ఉక్రెయిన్-రష్యా సమస్యలపై పరస్పరం చర్చించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఇందుకు ఎలాంటి సహకారం అందించేందుకైనా భారత్ సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీతో జరిపిన సంభాషణల్లో మోదీ భరోసా ఇచ్చారు.

## క్రైం సీన్‌కు గ్యాంగ్ రేప్ నిందితుడు.. తప్పించుకోబోయి చెరువులో దూకి..



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 24: అస్సాంలోని నగావ్ జిల్లాలో 14 ఏళ్ల అమ్మాయిని ముగ్గురు రేప్ చేశారు. ఆ కేసులో ఇద్దరు పరారీలో ఉండగా, ఓ వ్యక్తి పోలీసులకు చిక్కాడు. అయితే ఆ నిందితుడిని .. పోలీసులు క్రైం సీన్ వద్దకు తీసుకెళ్లారు. దర్యాప్తులో భాగంగా క్రైం సీన్‌ను రిక్రియేట్ చేసేందుకు నిందితుడు తఫుజల్ ఇస్లాంను .. ఘటన జరిగిన ప్రాంతానికి పట్టుకెళ్లారు. శనివారం ఉదయం 4 గంటలకు క్రైం సీన్ వద్దకు వెళ్లారు. అయితే అక్కడ ఆ వ్యక్తి పోలీసుల నుంచి తప్పించుకున్నాడు. ధింగ్ సమీపంలో ఉన్న ఓ చెరువులో అతను దూకాడు. సెర్చ్ ఆపరేషన్ తర్వాత.. ఆ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. ఎస్‌డీఆర్ఎఫ్ దళాలు రెండు గంటల పాటు వెతికిన తర్వాత ఆ నిందితుడి మృతదేహాన్ని పసికట్టారు. క్రైం సీన్ వద్ద.. చేతులకు ఉన్న బేడీలను.. ఓ పోలీసు కానిస్టేబుల్ నుంచి లాగేసి.. పరుగెత్తినట్లు ఓ అధికారి తెలిపారు. ఆ సమయంలో ఆ నిందితుడు చెరువులో దూకినట్లు చెప్పారు. తమ కానిస్టేబుల్‌కు కూడా గాయాలు అయినట్లు అధికారి చెప్పారు. అతను ఎలా తప్పించుకున్నాడన్న కోణంలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. మరో నిందితుడి ఇంటికి తఫుజల్ ఇస్లాం తీసుకెళ్లేందుకు ప్రయత్నించారన్నారు. కోచింగ్ క్లాస్ నుంచి తిరిగి వస్తున్న సమయంలో.. గురువారం ముగ్గురు వ్యక్తులు బాలికపై లైంగిక దాడి చేశారు. ఆ అమ్మాయి చెరువు వద్ద అపమారక స్థితిలో కనిపించింది. దాదాపు గంట పాటు అక్కడే పడి ఉన్న ఆమెను స్థానికులు గుర్తించారు. ఇది మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన హింస అని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. ఎవర్నీ వదిలేది లేదని, నిందితులను శిక్షిస్తామని ఆయన అన్నారు.

## మైనారిటీలను లక్ష్యంగా చేసుకోవడం ఆందోళనకరం.. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 24: బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న బుల్డోజర్ చర్యలపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పౌరుల్లో భయాన్ని కలిగించడానికే బీజేపీ ప్రభుత్వం బుల్డోజర్లను ఉపయోగిస్తోందని ఫైర్ అయ్యారు. ‘ఒకరి ఇంటిని కూల్చివేపి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులను చేయడం అన్యాయం. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీలపై పదే పదే ఈ తరహా దాడులు జరగడం ఆందోళనకరం. రూల్ ఆఫ్ లా ద్వారా పాలించబడే సమాజంలో ఇటువంటి చర్యలకు స్థానం లేదు’ అని పేర్కొన్నారు. అరాచకం సహజ న్యాయాన్ని భర్తీ చేయబోదని తెలిపారు.‘బీజేపీ ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని నిర్మొహమాటంగా విస్మరించాయి. పౌరులలో భయాన్ని కలిగించడానికే బుల్డోజర్లను ఉపయోగిస్తున్నాయి. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రభుత్వ బలవంతం ద్వారా కాకుండా నేరాలపై కోర్టుల్లో తీర్పులు రావాలి’ అని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇటువంటి చర్యలు మానుకోవాలని లేదంటే, దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కాగా, మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో నిరసన సందర్భంగా హింసకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ.. కాంగ్రెస్ నాయకుడు హాజీ షెహజాద్ అలీకి చెందిన భవనాన్ని బుల్డోజర్‌తో కూల్చి వేశారు. ఈ నేపథ్యంలోనే ఖర్గే పై వ్యాఖ్యలు చేశారు

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

చూసి ముర్వాలే

https://epaper.eyyaltynews.com/

04

ఆదివారం 25 ఆగస్టు 2024

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న నాని 'సరిపోదా శనివారం'.. రన్‌టైం ఎంతంటే.?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 24: నాని కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తుండగా.. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్?గా నటిస్తుంది. తమిళ నటుడు ఎస్?జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరుసగా మూవీ ప్రమోషన్స్ చేస్తుంది.అయితే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నట్లు నాని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక వీడియోను కూడా వదిలాడు. 'సరిపోదా శనివారం' సెన్సార్ కంప్లీట్ అయ్యింది. సెన్సార్ బోర్డ్ సర్టిఫికెట్ ఇచ్చింది. అలాగే 2 గంటల 35 నిమిషాలు రన్ టైం అని నాని చెప్పగా.. వెనక నుంచి ఎస్‌జే సూర్య వచ్చి ప్లస్ 15 మినిట్స్ అంటాడు. మొత్తం 2 గంటల 50 నిమిషాలు అంటే సుందరానికి కూడా ఇదే రన్ టైం కదా అంటూ ఎస్‌జే సూర్య అనగా.. అంటే కాదు.. 'సరిపోదా శనివారం' అంటూ నాని అనడం ఇది ఒక యాక్షన్ మూవీ అండ్ లవ్ స్టోరీ అంటూ వీడియోను వదిలారు.



## జగతి మేడమ్ అంతే... అందాల జాతరలో అస్సలు తగ్గేదెలే.....

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 24: గుప్పెడంత మనసు జగతి మేడమ్ అంటే జగతి మేడమ్ అంటున్నారు నెటిజన్స్. అందాల జాతరలో ఆవిడ అస్సలు తగ్గదు. లేటెస్ట్ ఫోటోల్లో టాటూ చూపిస్తూ ఇంటర్నెట్ షేక్ చేస్తున్నారు.

## ఆరోగ్యంగానే ఉన్నా :రవితేజ ట్వీట్


### ఆస్పత్రి నుంచి మాస్ మహారాజా డిశ్చార్జ్..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 24: మాస్ మహారాజా రవితేజ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆయన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. తాను ఆరోగ్యంగానే ఉన్నానని, త్వరలోనే సెట్‌లో అడుగుపెట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లుగా చెప్పారు. తన క్షేమాన్ని ఆకాంక్షిస్తూ మెసేజ్‌లు చేసిన వారందరికి ధన్యవాదాలు తెలియజేశారు. 'సర్జరీ విజయవంతంగా పూర్తైంది. నేను ఆరోగ్యంగానే ఉన్నాను. మీ అందరి ఆశీర్వాదాలు, మద్దతుకు కృతజ్ఞతలు. త్వరలోనే సెట్‌లో అడుగుపెట్టేందుకు ఎదురుచూస్తున్నాను.' అని రవితేజ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.తన కొత్త సినిమా షూటింగ్‌లో రవితేజ గాయపడ్డాడు. %=% 75 వర్కింగ్ టైటిట్‌తో ఈ మూవీ రూపుదిద్దుకుంటోంది. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని సూర్యదేవర నాగవంశి, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఈ సినిమా షూటింగ్‌లో రవితేజ కుడి చేతికి గాయమైంది. అయితే.. గాయాన్ని లెక్కచేయకుండా రవితేజ షూటింగ్‌లో పాల్గొనడంతో అది తీవ్రమైంది.ఆస్పత్రికి వెళ్లగా శస్త్రచికిత్స అవసరం అని వైద్యులు సూచించారు. శస్త్రచికిత్స అనంతరం ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు తెలిపారు. కోలుకున్న అనంతరం తిరిగి రవితేజ షూటింగ్‌లో అడుగుపెట్టనున్నాడు.

## అందాలతో తమన్నా దాడి..

### పరువాలన్నీ బయటపెట్టేసి మరీ!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 24: తెలుగు చిత్ర పరిశ్రమలో కొందరు హీరోయిన్లు మాత్రమే సుదీర్ఘ కాలం పాటు స్టార్‌డమ్‌ను కంటిన్యూ చేశారు. అలాంటి వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒకరు. టీనేజ్‌లోనే కెరీర్‌ను మొదలు పెట్టిన ఈ చిన్నది.. చాలా తక్కువ సమయంలోనే స్టార్‌గా మారింది. ఇప్పుడు కొన్ని ఘాటు ఫొటోలను షేర్ చేసింది. వాటిని మీరే చూడండి.





## ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 24: మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై సినీ నటుడు అక్కినేని నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టులో స్టే ఆర్డర్ ఉన్న కూడా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేశారంటూ నాగార్జున తరుపున న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఇదిలా ఉంటే.. ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై సోషల్ మీడియా వేదికగా ఇప్పటికే నాగార్జున స్పందించారు. స్టే ఆర్డర్‌లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి కూల్చివేతలు చేపట్టడం బాధాకరమన్నారు. చట్టాన్ని ఉల్లంఘించేలా తాము ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కొన్ని వాస్తవాలను తెలిపేందుకు ఈ ప్రకటన చేసినట్లు వెల్లడించారు.ఆ భూమి పట్టా భూమి. ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదు. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేసింది. స్పష్టంగా చెప్పాలంటే, కూల్చివేత తప్పుడు సమాచారంతో లేదా చట్ట విరుద్ధంగా జరిగింది. ఈ ఉదయం కూల్చివేతకు ముందు మాకు ఎలాంటి నోటీసు జారీ చేయలేదు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలా చేయడం సరికాదు. చట్టాన్ని గౌరవించే పౌరుడిని. కోర్టు నాకు వ్యతిరేకంగా తీర్పునిస్తే, ఆ కూల్చివేతను నేనే నిర్వహించేవాడిని.తాజా పరిణామాల వల్ల, మేం ఆక్రమణలు చేశామని, తప్పుడు నిర్మాణాలు చేపట్టామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశముంది. ఆ అభిప్రాయాన్ని పోగొట్టాలనేదే మా ప్రధాన ఉద్దేశం. అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అక్కడ మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను. అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## కైపెక్కించే చూపులతో మతిపోగొడుతూ.. బ్రిగిడా సాగా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 24: కోలీవుడ్ ముద్దు గుమ్మ బ్రిగిడా సాగా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సింధూరం అనే తెలుగు సినిమాలో నటించి టాలీవుడ్ ప్రేక్షకులకు దగ్గరైంది.తాజాగా ఈ అమ్మడు కైపెక్కించే చూపులతో మతిపోగుతూ షేర్ చేసిన పిక్స్ వైరల్ అయ్యాయి.

## లంగా ఓణీలో రితికా అందాల ఆరబోత.. పిక్స్ చూస్తే ఫిదా అవ్వాల్సిందే..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 24: రితికా నాయక్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. ఫస్ట్ మూవీతోనే బంపర్ ఆఫర్ కొట్టేసింది ఈ ముద్దుగుమ్మ.. తరువాత వరుస ఆఫర్లతో బిజీ అయిపోయింది ఈ భామ. రితికా నాయక్ ఢిల్లీకి చెందిన మోడల్. గ్రాడ్యుయేషన్ అనంతరం మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది ఈ సొగసరి భామ. తాజాగా లంగా ఓణీలో అందాలు ఆరబోసింది.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.